# 0402 (O)

SET

Total No. of Questions - **16**

Total No. of Printed Pages - **6**

**Regd. No.**

## Part - II

# TELUGU (OLD), Paper - II

## (Second Language)

## మాదిరి ప్రశ్నాపత్రం

(విద్యా సంవత్సరం 2021–22 మాత్రమే)

***Time :* 3 Hours** **Max. Marks : 100**

**సూచన : 1. ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.**

**2. ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.**

**I.** క్రింది పద్యాలలో **ఒక పద్యానికి** ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి. (1 × 8 = 8)

1. డక్కెను రాజ్యమంచు నకటా! యిటు దమ్ముని భాగ మీక నీ
వెక్కటి మ్రింగఁ జూచె: దది యె ట్లఱుగున్? విను, మీను లోలతన్
గ్రక్కున నామిషంబు చవి గాలము మ్రింగిన చాద్పు సూవె యి;
ట్లుక్కివుఁడైన నీ కొడుకు నుల్లము నున్నటు లాడఁగూడునే?'

2. ఫలములచేతఁ గొన్నిటిని; బల్లవసంతతిచేతఁ గొన్నిటిన్
సలలిత సౌఖ్యదాయియగు ఛాయనుగొన్నిటి; వేవిధాల నీ
యిలను ననేకజీవుల కహీనసుఖంబిడు వృక్ష రాజముల్
బలువడి బీకివైచితె? తుపాన! వినాశము చేసివైచితే?

3. హాలికుఁడంచునిన్ను బరి హాసముగొందఱుసేయ "సత్కపుల్
హాలికులైననేమి గహ నాంతరసీమలఁగందమూలకౌ
ద్దాలికులైననేమి" యని దార్ఢ్యముతో దుతఁబల్కినట్టి నీ
శీలమునెన్నఁగాఁదరమె శిష్టజనాధిప పోతనాధిపా

**II.** క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1 × 6 = 6)

1. విదురుడు ధృతరాష్ట్రునికి చేసిన హితోపదేశాన్ని, కర్తవ్యోపదేశాన్ని వివరించండి.
2. బెజ్జమహాదేవి పరమశివుణ్ని కుమారునిగా భావించి పెంచిన విధానాన్ని పరిశీలించండి.
3. 'ఆరుద్ర పురుగు' కవితా సారాంశాన్ని రాయండి.

**III.** క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1 × 6 = 6)

1. భాష–చరిత్ర–సంస్కృతికి వున్న సంబంధాన్ని వివరించండి.
2. స్వాతంత్ర్యోద్యమంలో విప్లవమార్గంలో పయనించిన స్త్రీలను గురించి తెలుపండి.
3. అరిగె రామస్వామి జీవిత విశేషాలను తెలుపండి.

**IV.** క్రింది వానిలో **రెండు ప్రశ్నలకు** 15 పంక్తులలో సమాధానం రాయండి. (2 × 4 = 8)

1. 'దుష్ట పంచాయతి' నాటక ఇతివృత్తాన్ని వివరించండి.
2. చంద్రం పాత్రను వివరించండి.
3. అగ్గిరావు పాత్రను పరిచయం చేయండి.
4. వ్యవసాయం ప్రాధాన్యతను గురించి కవి అభిప్రాయాన్ని తెల్పండి.
5. రామయ్య వ్యక్తిత్వాన్ని వివరించండి.

**V.** క్రింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2 × 3 = 6)

1. ధర్మసుతుచందమును విదితంబు నీకు.
2. వానికింతయేల వగవదధిప.
3. తల్లిపాముల నేల ధరియింపనిచ్చు.
4. ఇంటిలో చీకటి యుండకున్నె
5. నీటిలో జారవిడిచిన బతుకమ్మల్లా కన్పిస్తాయి.
6. భారతాన్ని పఠియించక వ్యాసర్షిని తిట్టబోకు

**VI.** క్రింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2 × 3 = 6)

1. ఆసక్తంతా బస్తీమీదా – ఆశంతా ఆస్తిమీద
2. వాన వరదకు మట్టి కొట్టుకు పోతే?

3. రొండు కోడెలను ఇజ్జర మజ్జర ఓటే బాత్తున్రు

4. యాభై రూపాయలిస్తే ధరావతు చేస్తానన్నడట!

5. మరి కట్టకుంటె వారెలా కాలక్షేపం చేస్తారయా!

6. కర్చుకాకుండా కార్యమవుతుందా ఎక్కణ్ణయినా?

**VII.** క్రింది వానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. (2 × 2 = 4)

1. ఆర్యుల విషయంలో విదురుడు చెప్పిన నీతులు ఏవి?

2. పొసగని మాటలవల్ల వచ్చే అనర్థాలు ఏవి?

3. తడిసిన నగరాన్ని కవి ఏవిధంగా వర్ణించాడు.

4. బెజ్జమహాదేవి లింగమూర్తికి ఎలా ఉగ్గులు పెట్టింది.

5. మనిషి మంచివాడైతే కలిగే ప్రయోజనాలేమిటి?

**VIII.** క్రింది వానిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. (2 × 2 = 4)

1. బీనాదాస్ గురించి తెలుపండి.

2. రామస్వామి చేసిన సంఘసంస్కరణ ఎట్టిది?

3. మానవులకు భాష వల్ల కలిగిన మేలు ఏమిటి?

4. తెలంగాణ భాషలోని లయాత్మకతను పేర్కొనండి.

5. జాతీయోద్యమంలో కల్పనాదత్ పోరాటం తెలుపండి.

**IX.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. సౌజన్యానికి నిధి ఎవరు?

2. భర్గుడు అనగా ఎవరు?

3. ఉదకము అనగా ఏమిటి?

4. గోలకొండ కవులు సంచికలోని కవులెందరు?

5. చేటుకాలం దాపురించినపుడు మనస్సు ఎలా వుంటుంది?

6. పాల్కురికి సోమన ఏ శతాబ్దం వాడు?

7. నిజాముభూమి ఎవరి పద్యం?

8. ఆంధ్రుల సాంఘిక చరిత్ర ఎవరి రచన?

9. బుద్ధుడు ఎక్కడికి చేరుకున్నాడు?

10. కవి ఏ భూతం కూలాలని ఆశిస్తున్నాడు?

**X.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. భాష ఏ సంస్కృతికి వచోరూపం?
2. రామస్వామి యరవాడ జైలులో ఎవరిని కలిశాడు?
3. రామస్వామి ఆధ్యాత్మిక గురువు ఎవరు?
4. 'వాగ్భూషణమ్ భూషణమ్' ఎవరి రచన?
5. లక్నో రెసిడెన్సీపై దాడికి పాల్పడింది ఎవరు?
6. 'విప్లవమాత' ఎవరు?
7. పుంటికూర అంటే ఏమిటి?
8. ఏ గ్రంథానికి నలిమెల భాస్కర్ కేంద్రసాహిత్య అకాడమి అవార్డు పొందారు?
9. కళ్ళకలకను తెలంగాణలో ఏమంటారు?
10. తెలుగు భాష ఏ భాషా కుటుంబానికి చెందినది?

**XI.** క్రింది వానిలో **ఒక దానికి** లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. (1 × 6 = 6)

1. ఉత్పలమాల
2. శార్దూలం
3. కందం
4. తేటగీతి

**XII.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. ప్రాస అనగానేమి?
2. 13వ అక్షరం యతిమైత్రి కలిగిన పద్యం ఏది?
3. చంపకమాల పద్యంలో ప్రతి పాదానికి ఎన్ని అక్షరాలు ఉంటాయి?
4. ఛందస్సు అనగానేమి?
5. ఇంద్రగణాలు ఎన్ని?
6. కందపద్యంలో బేసిగణంగా ఏ గణం రాకూడదు?
7. ఏ గణమునకు 3 లఘువులు వస్తాయి?

8. ఉత్పలమాల పద్యంలో ఎన్నవ అక్షరానికి యతిమైత్రి పాటించబడుతుంది?

9. సీస పద్యానికి అనుబంధంగా ఏ పద్యాలు రావాలి?

10. పద్యపాదంలోని మొదటి అక్షరాన్ని ఏమంటారు?

**XIII.** క్రింది వానిలో **ఒక దానికి** లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. $(1 \times 6 = 6)$

1. ఉపమాలంకారం
2. యమకం
3. అతిశయోక్తి అలంకారం
4. వృత్త్యనుప్రాస

**XIV.** క్రింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. $(6 \times 1 = 6)$

1. ఉపమా వాచకాలను తెలపండి.

2. అలంకారాలలో ఏది ప్రధానం?

3. ఉపమానం అనగానేమి?

4. ఉత్ప్రేక్ష అంటే అర్థం ఏమిటి?

5. అలంకారాలు ఎన్ని రకాలు?

6. పాపసంహరుడు హరుడు – ఇందులోని అలంకారం ఏమిటి?

7. వస్తువు యొక్క లక్షణాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణిస్తే అది ఏ అలంకారం?

8. గోరంతను కొండంతలుగా చేసి చెప్పే అలంకారం ఏది?

9. 'దు:ఖపుటగ్ని' ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

10. ఉపమాన, ఉపమేయాలకు అభేదం చెప్పే అలంకారం ఏది?

**XV.** ఈ క్రింది విషయాన్ని $1/3$ వంతు సంక్షిప్తీకరించండి. $(1 \times 6 = 6)$

ప్రకృతి శక్తుల స్వాధీనం చేసుకుని సర్వమానవాళికి సౌఖ్యం చేకూర్చాలన్న మహత్వాకాంక్షతో శాస్త్రజ్ఞులు వైజ్ఞానికాన్వేషణకూ, సాంకేతిక శాస్త్రాభివృద్ధికి మానవుడు పూనుకున్నప్పుడు మానవుని జీవితం సుఖంకరమైనది. రసవంతమైనది. దారిద్ర్యాన్ని, దుఃఖాన్ని రూపుమాపాలని, వాటి మూలాన్ని తెలుసుకోవాలని మేధావులు తపశ్చర్యకు పూనుకున్నప్పుడు నూత్న ఆర్థిక రాజకీయ సిద్ధాంతాలు మానవాళికి మార్గదర్శక సూత్రాలై పరిఢవిల్లినవి. మానవుని సౌందర్య దర్శనాకాంక్ష అతన్ని గుహల నుంచి మహలులోనికి లాగి తెచ్చినట్లే, అతనిలోని స్వరం సంగీతమైంది. అతని అనుకరణ సామర్థ్యం నృత్యమైంది. అభినయమైంది. చిత్రలేఖనమైంది. సృష్టినే తన ప్రమాణాలకు అనుగుణంగా సంస్కరించాలనుకున్నాడు మానవుడు.

**XVI.** (అ) ఈక్రింద ఇచ్చిన పదాల ఆధారంగా కాలిదెబ్బలకు వైద్యం చేయించుకోవడానికి వెళ్ళినపుడు వైద్యునితో జరిగిన సంభాషణ వ్రాయుము. (5 మా.)

(క్రికెట్ ఆడటం – దెబ్బ తగలడం – నొప్పి – ఫస్ట్ఎయిడ్ – మందులు – కాపడం – పథ్యం)

(ఆ) క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు రాయండి. (5 × 1 = 5)

1. 'రాము గ్రంథాలయానికి వెళ్ళాడు' వాక్యంలోని క్రియ ఏమిటి?
2. 'ఎప్పుడు' అన్నది ఏ భాషా భాగం ?
3. అవ్యయానికి ఒక ఉదాహరణ ఇవ్వండి?
4. 'శ్రీజ మంచి తెలివి గల పిల్ల' వాక్యంలోని విశేషణం ఏమిటి?
5. సర్వనామాల గుణాలను తెలియజేసే వాటిని ఏమంటారు ?

---